**Project SETHU** - *A bridge for your career*

# ప్రాజెక్ట్ సేతు

## ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్



# Project SETHU - *A bridge for your career*

**1. సమస్య**

**2. పరిష్కారం దిశగా - ప్రాజెక్ట్ సేతు**

**3. విధానం**

**4. సభ్యులు**

**5. స్పందనలు**

## 1. సమస్య (Problem):

ఆధునిక సమాజంలో అందరూ సమానంగా ఎదగాలంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలి. దురదృష్టవశాత్తూ అవకాశాలు సమానంగా అందరికీ లేకపోగా, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగే స్థాయి కూడా సమానంగా లేదు. ఇది ఒక సమస్య అయితే, అసలు ఉన్న అవకాశాల గురించి, నేటి విద్యార్థులకు కనీస అవగాహన లేకపోవడం మరొక సమస్య. కెరియర్ - విద్య మరియు విభిన్న రంగాలలో ఉన్న ఉద్యోగ అవకాశాల మీద అవగాహనా లేమిని స్థూలంగా, ఈ క్రింది విధంగా అర్థం చేసుకోవచ్చు.

- పదవ తరగతి వరకు బండి సాఫీగానే వెళ్లిపోయినా పాఠశాల స్థాయి పూర్తవగానే డిప్లొమా చేయాలా? ఇంటర్‌లో చేరాలా? M.P.C., Bi.P.C. లలో ఏది తీసుకోవాలి? vocational courses చేస్తే ఉపాధి అవకాశాలు ఎలా ఉంటాయి? వంటి సందిగ్ధత విద్యార్థుల్లో నెలకొంటుంది.
- పదవ తరగతి అర్హతతో ఉన్న ఉద్యోగాల మీద మరియు ఆ తరువాత ఉన్నత విద్యావకాశాల మీద కనీస అవగాహన చాలా మంది విద్యార్థులలో లేదు.
- సహజంగా విద్యార్థులకి ఆసక్తి, నైపుణ్యం కలిగి ఉండే క్రీడలు, వివిధ కళలకు సంబంధించి ఆ ఆసక్తులను కెరియర్ ఎలా మలుచుకొని రాణించాలో తెలియదు. పైగా అటువంటి కళలు, క్రీడలు వల్ల చదువు నాశనమవుతుంది, అవి జీవితాన్నివ్వలేవు అనే అపోహ చాలా మంది తల్లితండ్రుల్లో బలంగా ఉంది.
- ఇంజనీరింగ్, మెడిసిన్, సాధారణ డిగ్రీలే కాకుండా వృత్తి పరంగా ఉన్నత స్థానాలకు తీసుకుని వెళ్లగలిగే వైవిధ్యమైన రంగాలు, వాటికి సంబంధించిన కోర్సుల మీద అవగాహన శూన్యమనే చెప్పాలి.
- ఎంచుకున్న రంగంలో పైకి ఎదగగలిగే ప్రతిభ ఉన్నా ఆర్థిక కారణాల వలన వెనకడుగు వేయడం, త్వరగా స్థిరపడొచ్చు, ఉద్యోగం తొందరగా వస్తుందనే ఉద్దేశ్యంతో ఆసక్తి లేని రంగాల వైపు మళ్లడం దీనికి కారణాలు.
- వీటన్నిటినీ మించి, ఈ అవగాహన లేమి వలన తలెత్తిన అతిపెద్ద సమస్య ఏంటంటే, జీవితంలో ఏం సాధించాలి? అసలు ఏదైనా ఎందుకు సాధించాలి? వంటి అంశాల మీద నిర్దిష్టమైన అభిప్రాయాలను స్కూల్ దశలోనే ఏర్పరచుకోవడంలో విఫలమవ్వడంతో ప్రతిభ ఉండి కూడా ఎన్నో సువర్ణావకాశాలను జారవిడుచుకోవడం జరుగుతుంది.

ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉన్న ఈ సమస్యకు ఆదిలోనే పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆ దశ నుండే అవకాశాల గురించి, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని వారికి కెరియర్ పట్ల అవగాహన కల్పించడమే ప్రాజెక్ట్ "సేతు" యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

# Project SETHU - *A bridge for your career*

## 2. పరిష్కారం దిశగా - ప్రాజెక్ట్ సేతు (Solution - Project SETHU):

- వివిధ కథలు, నిజ జీవిత విజయగాధలు, యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులలో జీవితం పట్ల ఉండే అస్పష్టతను అపోహలను తొలగించడం, జీవితంలో మేము ఏది అనుకున్నా సాధించగలం అనే స్ఫూర్తిని రగిలించడం.
- వారి ఆసక్తి, ప్రతిభ మేరకు ఒక సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకునే విధంగా ప్రోత్సహించడం, దానికి కావలసిన పూర్తి సమాచారాన్ని అందించడం.
- విద్యార్థులకు వారి జీవితంలోని ఏ దశలోనైనా వారిలో స్ఫూర్తి నింపడానికి, కెరియర్ అవకాశాలతో కూడిన సమాచారంతో వారికి మార్గనిర్దేశం చేయడానికి - PCT SETHU Team ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అనే భరోసా కల్పించడం.

## 3. విధానం - రెండు దశలుగా (Workshop Based Approach):

| | |
|---|---|
| వర్క్ షాప్స్ - 2 | (Phase - 1 & Phase - 2) |
| ఎంపిక చేసుకోబడే విద్యార్థులు (Target Audience) | 9వ తరగతి విద్యార్థులు |
| సమయం | 3 గంటలు (ఒక్కొక్క వర్క్ షాప్ కి) |
| వర్క్‌షాప్ విధానం (Methodology) | PPT ప్రెజెంటేషన్, ఆడియో వీడియో విజువల్స్, పిట్ట కథలు, నిజ జీవిత విజయగాధలు, కెరియర్ చార్ట్‌లు |

## Phase - 1 వర్క్‌షాప్:

- వివిధ కథలు, యాక్టివిటీస్ ద్వారా లక్ష్యం యొక్క ప్రాముఖ్యతను, స్వీయ అవగాహన ద్వారా అవసరమైన నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలో చర్చించడం.
- ఇందులో భాగంగా "కెరియర్ చార్ట్" ఒకటి అందరికీ ఇవ్వడం జరుగుతుంది. ఈ చార్ట్‌లలో పై చదువుల అవకాశాలు, వృత్తుల వివరాలు, వాటిని చేరుకోవటానికి కావాల్సిన సమాచారం ఉంటుంది.
- ఈ వర్క్‌షాప్ పూర్తయ్యేసరికి విద్యార్థులకు లక్ష్యం పట్ల ఒక అవగాహన, తమ ఆసక్తి ప్రతిభ అనుసరించి కెరియర్ ఎలా మలచుకోవాలో కనీస పరిజ్ఞానం వస్తుంది.

## Phase - 2 వర్క్‌షాప్:

- ప్రతీ విద్యార్థి తనకు నచ్చిన ఒక కెరియర్ / వృత్తి ఎంచుకోవటం జరుగుతుంది. "కెరియర్ చార్ట్" ఆధారంతో ఆ కెరియర్ / వృత్తి మీద పూర్తి చర్చ జరుగుతుంది (విద్యార్హతలు, పోటీ పరీక్షలు వగైరా).
- కేవలం తమ స్వశక్తిని నమ్ముకుని పేదరికం, అంగవైకల్యం లాంటి అవరోధాలని పక్కన పెట్టి జీవితంలో ఎదిగిన కొంతమంది విజయగాధల గురించి చర్చించడం జరుగుతుంది.
- ఈ వర్క్‌షాప్ పూర్తయ్యేసరికి విద్య / కెరియర్ / వృత్తి మీద విద్యార్థులకు ఒక స్పష్టమైన అవగాహన వచ్చి, దిగువ పేర్కొన్న కొన్ని సందేహాలకు పూర్తి సమాధానం తెలుసుకుంటారు.
    - ఒక డాక్టర్ కావాలంటే ఎంత వరకు చదవాలి, ఏ గ్రూపు తీసుకోవాలి?
    - నేను లెక్కల మాస్టారు కావాలంటే ఎటువంటి విషయాలు నేర్చుకోవాలి, ఏ పరీక్షలు రాయాలి?
    - నేను ఒక మంచి ఫొటోగ్రాఫర్ కావాలంటే ఏ కాలేజీలో చేరాలి?

# Project SETHU - *A bridge for your career*

## విశ్లేషణ (Project Evaluation):

- **Phase - 1 Workshop** మొదలయ్యే ముందు ఒక ప్రశ్నావళి ఇచ్చి దానికి వారిచ్చే సమాధానాల ద్వారా విద్యార్థులకు కెరియర్, లక్ష్యం వంటి వాటి మీద ప్రస్తుతం వారికి ఉన్న అవగాహన అంచనా వేయడం జరుగుతుంది.
- **Phase - 2 Workshop** లో ప్రశ్నావళి ద్వారా లేదా మౌఖికంగా విద్యార్థులు పంచుకునే విషయాలను బట్టి విద్య - కెరియర్ - లక్ష్యం పట్ల వారి దృక్పథం ఎంతవరకు ఎలా మారింది అనే విషయం నిర్ధారించడం, జరుగుతుంది.
- ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసంతో పాటు తమ ఆసక్తి, ప్రతిభ ఏ రంగంలో ఉంటే అదే రంగంలో స్థిరపడవచ్చు అనే భావన ఎంతవరకు కలిగించామో విశ్లేషించడం జరుగుతుంది.

## 4. సభ్యులు (Team):

**ప్రాజెక్ట్ లీడ్:**

శ్రీనివాస్ ఎన్. : +91 94411 14167, **srinivasneeli.sn@gmail.com**

**ప్రాజెక్ట్ సభ్యులు:**

సూర్యప్రసాద్ పడాల, ఫౌండర్, పడాల చారిటబుల్ ట్రస్ట్

చైతన్య దీప్తి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

లక్ష్మి పి., ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

## 5. స్పందనలు (Feedback):

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మేము గమనించిన మంచి మార్పు:

- ✓ చదువు అవసరం గుర్తించడం, జీవితంలో లక్ష్యం పట్ల ఉన్న అస్పష్టత తొలగిపోవడం.
- ✓ తమకు ఆసక్తి, ప్రతిభ ఉన్న రంగాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించడం, వివిధ రంగాలలో ఉన్న అవకాశాల మీద కనీస అవగాహన ఏర్పరచుకోవడం.
- ✓ ఉన్నత విద్య, ఉద్యోగం, క్రీడ, కళారంగాలలో ఉన్న అవకాశాల మీద కనీస అవగాహనను ఏర్పరచుకోవడం.
- ✓ నా జీవితానికి "నేనే బ్రహ్మ". నా అంగవైకల్యం కాని, నా పేదరికం కాని "ఎదుగుదలను ఆపలేవు" అనే విషయం బలంగా స్పష్టంగా నమ్మడం.

**సేతు టీం**
**పడాల చారిటబుల్ ట్రస్ట్**
కాకినాడ
సెల్ నెం. +91 94411 14167

**Handout:** రెండు దశల కార్యక్రమం ముగిసిన తరువాత ప్రతి విద్యార్థికి ఒక చేతి ప్రతిని ఇవ్వడం జరుగుతుంది. దీనిలో వారు ఎంచుకున్న లక్ష్యానికి / వృత్తికి అవసరమైన మార్గనిర్దేశం, విద్యా సంస్థల వివరాలు & వెబ్‌సైట్ సమాచారం అన్నీ ఉంటాయి. **PCT SETHU Team** కాంటాక్ట్ వివరాలు కూడా ఇందులో ఉంటాయి.